epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

గురువారం, హైదరాబాద్ 24.04.2025 | 24 క్యారెట్లు 97,215.00 | కిలో వెండి 1,07,887.00 | 39°C | సంపుటి:3 సంచిక:173

www.vishalabharati.com

బీఆర్ఎస్ తెలంగాణ

# ప్రజల గుండె చప్పుడు

- 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్
- ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు .. ప్రతి ఏటా ప్లీనరీలు
- చరిత్రలో నిలిచిపోయేలా, తెలంగాణ కుంభమేళాగా సభ
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా కీలకంగా పనిచేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లాలో గురువారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చి పోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక

..మిగతా 2 లో

# టీపీసీసీ టాస్క్

## పార్టీ ప్రక్షాళనకు మూడు దశలు

**తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీభవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది.**

- పరిశీలకులకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం
- ఏప్రిల్ 25 నుంచి 30 వరకు జిల్లా స్థాయి సమావేశాలు
- గుజరాత్ మోడల్‌గా సంస్థాగత నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం
- టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్, విశాలభారతి:

ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25 నుంచి 30 వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు

..మిగతా 2 లో

# వాళ్ళను వదిలే ప్రసక్తే లేదు

- గట్టిగా సమాధానం ఇస్తాం
- రాజ్ నాథ్ సింగ్
- ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణన



న్యూఢిల్లీ, విశాలభారతి:

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టి బదులిస్తుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఆ ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు.ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు

..మిగతా 2 లో



ప్రశాంతంగా హైదరాబాద్

# స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- మొత్తం 112 ఓట్లలో 88 ఓట్లు పోలయ్యాయి
- 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు

2 లో



# దిగిన బంగారం

- లక్ష నుంచి 98,500కు పతనం
- ఊపిరి పీల్చుకుంటున్న పసిడి ప్రియులు

హైదరాబాద్, విశాలభారతి:

గత కొంత కాలంగా ఆకాశమే హద్దుగా పరుగులు పెట్టిన బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా దేశీయ మార్కెట్ లో ఆల్ టైమ్ గరిష్ఠానికి తాకిన బంగారం ధర బుధవారం భారీగా దిగొచ్చింది.10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,500కు పడిపోయింది. అదే 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం

..మిగతా 6 లో

# భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్

- రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం రూపకల్పన
- ప్రభుత్వ భూములు రక్షించాలి
- చట్టం అమలులో అధికారులు తప్పు చేస్తే చర్యలు
- హద్దులతో కూడిన మ్యాప్ తో సమస్యకు స్వస్తి
- రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



*భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్ అని రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా మేధావుల, రెవిన్యూ నిపుణులు, ప్రజల సూచనలతో భూ భారతి చట్టం రూపొదించటం జరిగిందని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.*

నూతనకల్ విశాలభారతి

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం పేద వారి భూములకి భద్రత కల్పించేలా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఏప్రియల్ 14 నాడు గౌరవ ముఖ్యమంత్రి చేతులమీదుగా భూ భారతి చట్టం ప్రారమబించటం జరిగిందని తెలిపారు. ధరణి చట్టం నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు స్వార్థం కొరకు పేదల భూములు ఆక్రమించేందుకు వీలుగా రూపొధించి ఇంతటి చట్టం ఎక్కడ లేదని ప్రజల మధ్యకి వెళ్తే చిన్న చిన్న సమస్యలు కూడా అధికారులు పరిష్కరించేలా అధికరాలు లేకుండా తహసీల్దార్ లను అడిగితె కోర్ట్ కి వెళ్ళి పరిష్కరించుకొండి అంటున్నారు.ఇలా నాలుగున్నర సంవత్సరాలనుండి చెప్పుల అరిగేలా తిరుగుతున్నప్పటికి సమస్యలు తీరలేదని అట్టి

..మిగతా 2 లో



2 లో

# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్

- ఆ కేసు కొట్టివేయాలని విజ్ఞప్తి

# మృతులకు సంతాపం

- ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన కేబినెట్ భద్రతా కమిటీ
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశం
- అటార్నీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రకటన
- సింధు జలాల ఒప్పందం నిలిపివేత
- పాకిస్థానీయులకు నో ఎంట్రీకి కేంద్రం నిర్ణయం



న్యూఢిల్లీ,విశాలభారతి:

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ (సీఎస్ఎస్) సమావేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడులో మృతులకు సంతాపం తెలిపింది. ఉగ్రదాడికి ప్రతిగా కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960లో కుదిరిన ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రకటించడంతో పాటు పాకిస్థాన్ పర్యాటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలను భారత విదేశంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాకు తెలిపారు.

**కీలక నిర్ణయాలివే..**

1960లో కుదిరిన ఇండస్ జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తోంది. ఇది తక్షణమే అమల్లోకి

..మిగతా 2 లో



# కశ్మీర్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురండి

- ప్రభుత్వాలకు కేటీఆర్ విజ్ఞప్తి

2 లో

# ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

- ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

*ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు.*



న్యూఢిల్లీ,విశాలభారతి:

ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్‌గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ

..మిగతా 2 లో



# టీపీసీసీ టాస్క్

తరువాయి భాగం

జారీ చేశామని అన్నారు. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులను ఆహ్వానించాలని సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, ఏఐసీసీ, పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులను ఆహ్వానించాలనిమహేష్ కుమార్ గౌడ్ సూచించారు. టాస్క్ 2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్, టాస్క్3లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కోఆర్డినేటర్లు ఇచ్చిన బాధ్యతలను మంచిగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు తెలంగాణలో జరుగుతున్న జై బాపు, జై భీమ్ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.

**గుజరాత్ మోడల్‌గా పార్టీ సంస్థాగత నిర్మాణం**

కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని.. బ్రిటిష్ వాళ్లతో కూడా పోరాటం చేసిందని ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. విస్తృత భావజాలం ఉన్న పార్టీ అని.. జాతీయ స్థాయి ఆలోచనలతో కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలతో నడుస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామ స్థాయి నుంచి జరగాలని సూచించారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్‌గా పని చేయాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. ప్రస్తుతం గుజరాత్ మోడల్‌గా పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు విస్తారంగా జనంలోకి పోవాలని సూచించారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచేశారు. దేశంలో మోదీ ప్రభుత్వం, గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రేవంత్ ప్రభుత్వం చేపట్టిందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీనాక్షి నటరాజన్ సూచించారు.

## బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడు

తరువాయి భాగం

పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు.

గులాబీ జెండా 25 ఏండ్ల చరిత్రను యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. ప్రతి ఏటా ప్లీనరీలు జరుపుకుంటున్నా.. ఈ రజతోత్సవ సభ ప్రత్యేకమైందని తెలిపారు. గత 25 ఏళ్లుగా ఉద్యమ, బీఆర్ఎస్ పాలనా కాలాన్ని ప్రజలంతా నెమరేసుకునేలా ఈ సభ ఉండబోతుందని చెప్పారు. ఈ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతిఒక్కరూ వరంగల్ సభకు రావాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా, తెలంగాణ కుంభమేళాగా సభ జరగనుందని చెప్పారు. పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు వడ్లు తడిసి, మామిడికాయలు రాలి రైతులు నష్టపోతుంటే ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలకు రైతులు నష్టపోతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందజేశామని గుర్తుచేశారు. మరి కాంగ్రెస్ పార్టీ రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గ్రూప్ 1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. జిల్లాకో పెట్రోల్ బంక్‌తో వచ్చే లాభమేమీ లేదని వ్యాఖ్యానించారు.

## మృతులకు సంతాపం

తరువాయి భాగం

వస్తోంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ నిలిపివేసేంత వరకూ ఈ నిర్ణయం అమలు చేయనుంది.

- అటారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ తక్షణమే మూసివేత. ఇప్పటికే ఆ మార్గం ద్వారా వచ్చిన వారు 2025 మే 1లోగా తిరిగి వెళ్లవచ్చు.
- పాకిస్తాన్ పౌరులకు వీసాలపై భారతదేశ ప్రవేశం నిషిద్ధం. ఇంతకుముందు జారీచేసిన ఎస్వీఈఎస్ వీసాలు రద్దు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలి.
- న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకాదళ, వాయుసేన సలహాదారులను 'పర్సోనా నాన్ గ్రాటా'గా ప్రకటించి, వారిని వారంలోగా దేశం విడిచి వెళ్లమని ఆదేశించింది.
- భారత హైకమిషన్, ఇస్లామాబాద్ నుంచి భారత్ తన సలహాదారులను వెనక్కి పిలుపు తీసుకుంది. ఈ పదవులను రద్దు చేసింది. అలాగే 5 మంది సపోర్ట్ స్టాఫ్ కూడా వెనక్కి పిలిపించనుంది.
- భారత్, పాకిస్తాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుండి 30కి తగ్గించనుంది. ఈ మార్పులు 2025 మే 1లోగా అమల్లోకి వస్తాయి.
- సీఎస్ఎస్ దేశ భద్రతా పరిస్థితిని సమీక్షించింది. అన్ని భద్రతా బలగాలు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్న ఆదేశాలు ఇచ్చింది.
- ఈ ఉగ్రదాడికి పాల్పడిన వారిని చట్టానికి లోబడి శిక్షించడమే కాక, వారికి మద్దతు ఇచ్చిన వారినీ చర్యలను బహిరంగంగా బహిర్గతం చేసి చర్యలు తీసుకుంటామని సంకల్పించింది.
- తహవ్వూర్ రాణాను భారతదేశానికి అప్పగించిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదం పట్ల కఠినమైన ధోరణిని భారత్ కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
24.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు

తరువాయి భాగం

ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు



# ఇది ఎవరిపై పోరాట సభ కాదు

- బిఆర్ఎస్ పార్టీ 25 వ రజతోత్సవ సభ మాత్రమే
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు

విశాల భారతి ,ఎల్కతుర్తి:

హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్. తోపాటు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ 24 సంవత్సరాలు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగింది కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని రెండు పర్యాయాలు అభివృద్ధి పదంలో నడిపించి ఈనెల 27న 25వ రజతోత్సవ సభను నిర్వహించుకుంటున్న సందర్భంగా ఎల్కతుర్తి చింతలపల్లి లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగుతుంది మూడు ఉమ్మడి జిల్లాల రహదారుల నుండి వచ్చే కార్యకర్తల వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది వరంగల్ రూట్ నుండి వచ్చే వాహనాలకు ఎల్కతుర్తి ప్రారంభంలోనే ఏర్పాటు చేయడం జరిగింది ఇటు సిద్దిపేట నుండి వచ్చే వాహనాలకు ఇంద్రనగర్ ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది కరీంనగర్ నుండి వచ్చే వాహనాలను ఎల్కతుర్తి గ్రానైట్స్ ప్రక్కన ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభ ఎవరిపై పోరాటం చేసేందుకు కాదు మా పార్టీ రజతోత్సవ సభ మాత్రమే సభకు వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన తాత్కాలిక అంబులెన్స్ సదుపాయం . తాత్కాలిక హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా సభకు వచ్చే కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా టాయిలెట్స్ గాని 10 లక్షల వాటర్ బాటిల్స్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది . వీలైనంత త్వరగా సభ ప్రాంగణానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు . అనంతరం ప్రెస్ మీట్ ప్రారంభానికి ముందు జమ్ము కాశ్మీర్లో జరిగినటువంటి ఉగ్రదాడిలో మన దేశ పౌరులు చనిపోయిన సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది ఈ సందర్భంగా ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పోరెడ్డి రవీందర్ రెడ్డి తంగెడ శాలిని శ్రీపతి రమాదేవి మేకల స్వప్న కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య మదన్ మోహన్ రావు సాతూరి చంద్రమౌళి వేముల సమ్మయ్య వేముల శ్రీనివాస్ మేరీ కృష్ణవేణి భాగ్య రామ తదితరులు పాల్గొన్నారు



## ప్రశాంతంగా హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. కాగా 22 ఏళ్ల తర్వాత ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఓటింగ్కు దూరంగా ఉంది. మొత్తం 112 ఓట్లలో 88 ఓట్లు పోలయ్యాయి. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. సుమారు 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరగిన ఈ పోలింగ్‌కు ఎక్స్ అఫిషియో సభ్యుల కోసం ఒక పోలింగ్ కేంద్రం, కార్పొరేటర్లకు మరో కేంద్రం ఏర్పాటు చేశారు.

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్

**- ఆ కేసు కొట్టివేయాలని విజ్ఞప్తి**

హైదరాబాద్, విశాలభారతి:

ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. బీజేపీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల టైంలో చెప్పారని కాసం కాసం వెంకటేశ్వర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం వీడియో , ఆడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై నేడు హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## కశ్మీర్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురండి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

జమ్ముకశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన నరమేధం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ క్రమంలో జమ్ముకశ్మీర్ పర్యటనకు వెళ్లి తెలంగాణకు చెందిన 80 మంది పర్యాటకులు నిన్నటి నుంచి శ్రీనగర్‌లో చిక్కుకుపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకుని, వారిని సురక్షితంగా స్వగ్రామాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తెలంగాణ పర్యాటకులకు అవసరమైన సంరక్షణ, సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ కోరారు. వారిని సురక్షితంగా ఇండ్లకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు.కాగా, జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం లో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టి బదులిస్తుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఆ ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వాళ్లను, కుట్ర పన్నిన వాళ్లను బయటకు లాగి తగిన బుద్ధి చెబుతామన్నారు.



## వాళ్ళను వదిలే ప్రసక్తే లేదు

తరువాయి భాగం

కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వాళ్లను, కుట్ర పన్నిన వాళ్లను బయటకు లాగి తగిన బుద్ధి చెబుతామన్నారు. పహల్గాం ఘటనపై, శ్రీనగర్‌లో భద్రతా చర్యలపై ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ రాజ్‌నాథ్ పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడ్డారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోయారు.




## భూ భారతి ఇందిరమ్మ బ్రాండ్

తరువాయి భాగం

ధరణిని బంగాళఖాతం లో పడవేసి వైఫల్యాలు ఎలా పరిష్కరించాలో కోదండ రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి పెండింగ్ లో ఉన్న 2.46 లక్షల ధరఖాస్తులతో పాటు నేటి వరకు 3.5 లక్షల ధరఖాస్తులు పరిష్కరించటం జరిగిందని తెలిపారు.ఈ కమిటీ 15 నెలలు 18 రాష్ట్రాలలో తిరిగి మంచి రెవిన్యూ అంశాలు స్వీకరించటం జరిగిందని, ప్రజల అభిప్రాయాలు, రెవిన్యూ అధికారులు, నిపుణులు ద్వారా అభిప్రాయాలు సేకరించి మంచి వాటిని రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం రూపొందించటం జరిగిందని తెలిపారు.ధరణి2020 చట్టం చేశారు కానీ రూల్స్ & రెగ్యులషన్స్ రూపొందించలేదని, సాధాబైనామా 2020 అక్టోబర్ లో దరఖాస్తూ తీసుకున్నారు కానీ అమలుకి చట్టంలో సాధాబైనామా అంశం లేకపోవటంతో కోర్ట్ రద్దు చేయటం జరిగిందని ఇలా చాలా మంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. భూ భారతి చట్టం 2025 లో 90 రోజులలోనే రూల్స్ & రెగ్యులేషన్స్ రూపొందించి పేదవారికి ఉపయోగపడేలా అధికారులను గ్రామాలకి పంపించి అక్కడే సమస్య లను పరిష్కరించేలా చేస్తారని మిగిలినవి ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా భూభారతి చట్టం రూపొందించటం జరిగిందని రాష్ట్రములో 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేయటం జరుగుతుందని అలాగే రాష్ట్రంలోని అన్ని మండలంలో కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామని తదుపరి జూన్ 2 నుండి తహసీల్దార్ లు మీ గ్రామాలకే వచ్చి మీ సమస్య లను రూపాయి తీసుకోకుండా పరిష్కరిస్తారని కానీ ధరణిలో ప్రతి అప్లికేషన్ కి 1000 రూపాయలు తీసుకున్నారని తెలిపారు..రాష్ట్రములో 9.26 లక్షల సాధాబైనామా ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, మిస్సింగ్ సర్వే నెంబర్ లాంటివి సమస్యలను అలాగే ఒక్క సర్వే నెంబర్లో భూ సేకరణ జరిగిన వారిది అలాగే కోర్ట్ కేసు ఉన్న వారిది మాత్రమే నిషేధిత జాబితాలో ఉండేలా మిగిలిన రైతుల భూములు పట్టా భూమిగా ఉండేలా ఆన్ లైన్ లో రూపాయి తీసుకోకుండా స్వీకరించి న్యాయ బద్ధ మైన వాటిన్నింటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఆధార్ నెంబర్ వలే ప్రతి రైతుకి భూధార్ నెంబర్ ఇస్తామని భూధార్ ద్వారా రైతు భూముల వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.

**చిన్నారి వైష్ణవి కి అభినందనలు తెలిపిన పొంగులేటి**

తదుపరి పచ్చిపాల వెంకన్న కుమార్తె వైష్ణవి కి ఇంటర్ లో 470 కి గాను 467 మార్కులు తెచ్చుకునందుకు మంత్రి గారి చేతులమీదుగా సన్మానించి జీవితంలో ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో ఎస్పి నరసింహ,అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్లు శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి,అమీన్ సింగ్, బ్రాహ్మయ్య,హరి చంద్ర ప్రసాద్,ఎంపిడిఓ సునీత,ఎ యం సి చైర్మన్ గిరిధర్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ జయసుధ,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
24.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### గుర్రము డెక్కను తొలగించిన రైతులు



**శాలిగౌరారం, విశాలభారతి:**

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే తుర్కపల్లి శటర్స్ కి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్కను రామగిరి గ్రామ రైతులు చామల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం చేశారు. గుర్రపు డెక్కను తొలగించి ప్రాజెక్టు లోకి నీటి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లోడంగి మహేష్ , మొగుళ్ల శ్రీనివాస్ , బండారు శంకర్ లోడంగి సైదులు ,మాద నర్సింహ , బొడ్డు అవిలయ్య రాంబాబు ,బండారు మహేష్ లోడే సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# పహల్గం హిందూ పర్యటకులపై దాడికి కొవ్వొత్తులతో నిరసన



**చౌటుప్పల్, విశాలభారతి:**

కాశ్మీర్ లోని పహల్గాంలో ప్రత్యేకంగా హిందు పర్యాటకులపై దాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీతో పాటు పాకిస్తాన్ జెండాని దహనం చేయటం జరిగింది. పాకిస్తాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన ఏ ఒక్కరిని ఏ ఒక్క దేశాన్ని వదిలిపెట్టొద్దని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి తెలియజేయడమైనది. ఈ దేశంలో ఉన్న పాకిస్తాన్ ప్రేమికులు ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు కూడా కుటుంబాలకు గాని దేశానికి గాని సానుభూతులు భద్రతా విషయంలో మద్దతు తెలిపే విషయం వదిలిపెట్టి వైఫల్యాలను ఎండగడుతూ పాకిస్తాన్ కి మద్దతుగా హిందూ వ్యతిరేకులుగా ఈ దేశంలో ఉన్న మైనార్టీల ఓట్ల కోసం తప్పులు దేవులాడే వ్యక్తులు,నాయకులు పద్ధతి మార్చుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ప్రతిపక్ష నాయకుడు విదేశాలలో ఉన్నప్పుడు ప్రతిసారి ఇలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్న ఈ దేశానికి మైనార్టీ ఓట్ల కోసం వివిధ పార్టీలు మైనార్టీ పేద కుటుంబాల గురించి ఏనాడు ఆలోచించలే నేడు ముస్లిం మైనార్టీ లోని అత్యధిక పేద కుటుంబాల ఉద్దేశించి తీసుకునే నిర్ణయాలు ఒక్కోడు సవరణ బిల్లును జీర్ణించుకోలేని వివిధ పార్టీల నాయకులు ఒక్కటై ఈరోజు హైదరాబాదులోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం కు మద్దతుగా నిలిచిన విధంగానే దేశంలో వాళ్లు పెట్టేయకపోవటానికి మద్దతుగా నిలిచి హిందువుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరును భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు భారతీయులకు భారతదేశంలో ఉన్న అన్ని మతాల వారికి ముఖ్యంగా హిందువులకు మద్దతుగా నిలవని పార్టీల నాయకులని స్థానికంగా ఉన్న వివిధ పార్టీల నాయక కార్యకర్తలు వాళ్ళ నాయకులను నిలదీలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్,రమణ గోని శంకర్,కడారి కల్పన,కైరం కొండ అశోక్,గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి,బాతరాజు సత్యం, వెంకటేశం గౌడ్,ఊడుగు యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు

# ప్రభుత్వ బడిలో చేర్పించండి

**నర్సింహులుపేట, విశాలభారతి:**

మండలంలోని స్థానిక పెద్దనాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాలలోని పెద్ద నాగారం , అజ్మీర తండా ,బుడ్డ తండా , గోపతండ ల నందు పెద్ద నాగారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ముందస్తు అడ్మిషన్ల కొరకు పిల్లల ఇంటి వెళ్లి మన ఊరి పాఠశాలను కాపాడుకోవాలని అధిక సంఖ్యలో అడ్మిషన్లను మన పాఠశాలకు అందించాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్తు సర్వతోముఖాభి వృద్ధి చెందుతుందని చెప్పారు .మన పాఠశాల నందు ఉచిత మధ్యాహ్న భోజనము , ఉచిత పాఠ్య పుస్తకం , డిజిటల్ విద్య భోధన ,అనుభవిజ్ఞుల ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని , మన గ్రామ విద్యార్థులు మన ఊరి పాఠశాలలోనే చేరాలని , ఎండాకాలం సెలవులు ముందు మీ, మీ తల్లిదండ్రులకు గుర్తుచేస్తు. వేసవి కాలంలో పిల్లల క్రమశిక్షణలను తగు జాగ్రత్తలు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్ , లచ్చు , నాగేష్ నాయక్ , నరసింహరెడ్డి , వెంకటేశ్వర్లు , రాజు, బాల వేణు, మహేశ్వరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు కొనుగోలు చేసిన ఎమ్మెల్యే

**దేవరుప్పల, విశాలభారతి:**



పాలకుర్తి నుండి జనగామ వెళ్లే మార్గంలో కోలుకొండ వద్ద పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సాధారణ మహిళగా కూరగాయలు కొనుగోలు చేశారు. మార్గమధ్యలో కూరగాయలు అమ్ముతున్న మహిళను చూసి కారును ఆపి మాట్లాడుతూ కూరగాయలు కొనుగోలు చేశారు.'మంచిగా ఉన్నాయి.. నేను ఎరిస్తా బిడ్డా.అంటూ ఎమ్మెల్యే యశస్వినికి కూరగాయలు అమ్మారు. ఎమ్మెల్యే యశస్విని కూడా సాధారణ గృహిణిలా మాట్లాడారు.ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తన కుటుంబ బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహిస్తున్న ఆమె నడవడిని చూసిన వారు ఆశ్చర్యపోయారు.ఈ దృశ్యాలు అక్కడి ప్రయాణికులను ఆకట్టుకున్నాయి.

# ప్రభుత్వ వైద్యశాలని సందర్శించిన వైద్యాధికారి

**పినపాక, విశాలభారతి:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలని బుధవారం నాడు డిప్యూటీ డిఎమ్ హెచ్ ఓ డాక్టర్ ఆర్పీ చైతన్య సందర్శించారు. ప్రసవాలను మెరుగుపరచడానికి పలు సూచనలు తెలియజేశారు. వైద్య సంరక్షణ సౌకర్యాలు రోగులకు అవసరమైన సేవల లభ్యతను పరిశీలించారు. ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలనుస్పాట్ అసెస్మెంట్ తీసుకున్నారు. ఆయన ఆసుపత్రిలోని, వార్డులు, మందులు ఆస్పత్రిలో పరికరాలు ఇతర విభాగాలను పరి శీలించి, వాటి శుభ్రతతో పాటు అక్కడ అందు బాటులో ఉన్న ఇతర సౌకర్యాలను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, ఇతర హెల్త్ అసిస్టెంట్లు సిబ్బందితో మాట్లా డుతూ, ముఖ్యంగా ఆసుపత్రిలోని అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు చికిత్స నాణ్యమైన వైద్యం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దుర్గాభవాని, డాక్టర్ వేణు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## హరిపిరాల ప్రాథమిక పాఠశాలలో

# ఏఐ, ఐసిటీ తరగతులు ప్రారంభం

**తొర్రూరు, విశాలభారతి:**

హరిపిరాల ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీ బుచ్చయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఏఐ, ఐసిటితరగతి గదులను ప్రారంభించడం జరిగినది. మండల విద్యాధికారి శ్రీ బుచ్చయ్య మాట్లాడుతూ.. పాఠశాలలో నూతనంగా ఏర్పడిన కంప్యూటర్ తరగతులను గ్రామ తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న భవిష్యత్ కాలంలో AI అనేది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు వేసవి సెలవులలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని కూడా తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్గయ్య అధ్యక్షతన జరిగిన తల్లి దండ్రుల సమావేశంలో పాఠశాల AAPC చైర్మన్ శోభారాణి,పాఠశాల ఉపాధ్యాయులు లత, అనురాధ ,శ్రీనివాస్ ,సరిత, శ్రీనివాస్ ,రమేష్, అశోక్ కుమార్ పాల్గొన్నారు.



# బస్తీలు కాలనీల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత

- పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, విశాలభారతి:**

బస్తీలు కాలనీల్లో మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గం పరిధి లోని ధీనబంధుకాలనీలో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, కాలనీ అధ్యక్షుడు ఎం.మహేందర్ నాయక్, నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవరెడ్డి, వెంకటేశ్వరశెట్టి, దత్తులూరి అశోక్, వార్డ్ మెంబర్ వెంకటయ్య, మహేష్, ఇబ్రహీం, సత్తిరెడ్డి, అనిల్, లక్ష్మయ్య, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- యువత క్రీడల్లో రాణించాలి
- ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:**

యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. సోమవారం రాత్రి పినపాక మండల పరిధిలోని విప్పల గుంపు వలస ఆదివాసి యువకులకు వాలీబాల్ కిట్ లను అందించారు. అనంతరం ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దూరంగా ఉండాలని సన్మార్గంలో ప్రయాణించి మంచి పేరు తెచ్చుకొని అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆయన తెలియజేసారు. ఎలాంటి సమస్యలు ఉన్న మమ్మల్ని సంప్రదించాలని అన్నారు అసాంఘిక శక్తులకు సహకరించకూడదని గ్రామాలకు కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా..!

**తొర్రూరు, విశాలభారతి:**

కాశ్మీర్ లోయలో ఫలహామా ప్రాంతంలో ఇస్లామిక్ ఉగ్రవాదులు హిందువులపై జరిపిన హింసకాండను వ్యతిరేకిస్తూ తొర్రూర్ మున్సిపాలిటీలో తొర్రూరు బస్టాండ్ సెంటర్ నుంచి వివేకానంద సెంటర్ వరకు నిరసన ర్యాలీని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు పైండ్లరాజేష్ మాట్లాడుతూ కాశ్మీర్ లోయలో హిందువుల పై చేసిన హింసకాండ పాకిస్తాన్ ఉగ్రవాదులు హేయమైన ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా పాకిస్తాన్ లోయలో అశ్రువులు బాసిన హిందువులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ చీకటి మహేష్ రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ కుమార్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ పల్లెకుమార్ జిల్లా నాయకులు మంగళపల్లి యాకన్న,అలిసేరి రవిబాబు విష్ణువర్ధనా చారి,శోభ, రాయపురం రాజ్ కుమార్, గంధం రాజు,పప్పు శెట్టి సంతోష్,విజయ్ కుమార్, జలగం రవి,శ్రీనివాస చారి, నూకల నవీన్,నడిగడ్డ సందీప్,గట్ల భరత్ కుమార్, కుంట్ల శివ,శీలం శ్రీనాథ్ తూర్పాటి సునీల్,కొంపెల్ల హరీష్,గుండా సురేష్, కడియం యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిఐఐ తెలంగాణ శాఖ చైర్మన్‌ను అభినందించిన ట్రాపసా

**కూకట్ పల్లి, విశాలభారతి:**




కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సి ఐ ఐ ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలు గా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీరలకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**తిరుమలగిరి, విశాలభారతి:**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అధ్వర్యంలో బుధవారంనాడు తిరుమలగిరి మండలం ఈదులర్రే తండా లో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. రైతులు వేసవికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి తోకకుండా టీకాలు వేయించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ మానిటరింగ్ ఆఫీసర్ అనిల్, హరి ప్రసాద్, తిరుమల గిరి మండల పశు వైద్యాధికారి టి నవీన్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కార్తికేయ కళాశాల విజయకేతనం

- గ్రామీణ ప్రాంతాల్లో తిరుగులేని విజయం
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాల విజయకేతనం ఎగురవేసింది. ఇంటర్మీడియాతో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో ఇబ్రహీంపట్నంకు చెందిన ముల్లు రోహిణి కి 1000 మార్కులకు 992 మార్కులు సాధించింది. కప్పాపహాడ్ కు చెందిన ఉప్పుంతల వైష్ణవి కి 1000 లకు 992 మార్కులు , ఆకులమైలారం కు చెందిన కదారి శ్రావణి కి బైపీసీ లో 1000 మార్కులకు 988 ఇబ్రహీంపట్నం కు చెందిన ఇంద్ర కంటి ప్రీతిక కి సిఇసిలో 1000 మార్కులకు 974 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో దూది ప్రియమణి ( ఇబ్రహీంపట్నం ) 470 మార్కులకు 466 మార్కులు దొంతరమోని వైష్ణవి ( ఖానాపూర్ ) కి 470 మార్కులకు 465 , సొప్పరి అమూల్య ( ఇబ్రహీంపట్నం ) 465 , బైపీసీ లో ఓరుగంటి మనీష (జాపాల) కి 440 మార్కులకి 436 , సిఇసి లో మేడారం దీప్తి ( ఎలిమినేడు ) 500 మార్కులకు 484 సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి సహకరించిన కళాశాల సిబ్బందికి , వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
24.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## పెద్ది కృష్ణమూర్తిని కలిసిన జంగా రాఘవ రెడ్డి



దేవరుప్పల, విశాలభారతి:

హైద్రాబాద్ నుండి మహబూబాబాద్ జిల్లాకు ఆయిల్ పామ్ తోటల తనిఖీలో భాగంగా మార్గమధ్యలో ఉన్న దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి.ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి టీ తాగారు.వారితో సరదాగా ముచ్చటిస్తూ మండలంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బి.యన్.రావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి
- బంగారు ఆభరణములపై రుణాలు, వ్యాపార అభివృద్ధికి రుణాలు, ఓవర్ డ్రాఫ్ట్ మరెన్నో సదుపాయాలు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన శాఖ తుర్కయంజాల్ లో బుధవారం తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి , బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాం రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి బ్యాంకులో బంగారు ఆభరణములపై రుణాలు, వ్యాపార అభివృద్ధికి రుణాలు, ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం, హౌసింగ్ లోన్స్, రైతులకు క్రాప్ లోన్స్, ఆల్ వెహికిల్ లోన్స్ పొందే అవకాశం ఉందన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ పోచంపల్లి బ్యాంక్ సీఈవో సీతా శ్రీనివాస్, ఇతర బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంక్ సిబ్బంది, ప్రస్తుత పాలకమండలి, వ్యవస్థాపక మండలి, ఖాతాదారులు, వాటాదారులు, శ్రేయోభిలాషుల సహకారంతో పోచంపల్లి బ్యాంకు సేవలు మరింతగా విస్తృత పరుస్తామన్నారు. పోచంపల్లి బ్యాంక్ జాతీయ స్థాయిలో ఎన్నో ఉత్తమ బ్యాంక్ అవార్డులను పొందిందనన్నారు. తుర్కయాంజాల్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ,ఉద్యోగ, వ్యాపారస్తులు పోచంపల్లి బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య , వైస్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ , డైరెక్టర్లు బాలసుబ్రమణ్యం , హరిశంకర్ ,రమేష్ ,వేణు ,కావ్య , భార్గవి ,ఎల్లస్వామి, కో ఆప్షన్ డైరెక్టర్లు భాస్కర్ , నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో సిబ్బంది శ్రేయస్సు కోసం క్రీడా పోటీలు

- మూడు రోజుల పాటు అలరించనున్న బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్లు

పటాన్ చెరు,విశాలభారతి





గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని అధ్యాపకులు, సిబ్బంది మధ్య స్నేహం, వారి శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న మూడు రోజుల బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ తో కలిసి గీతం హైదరాబాద్ మహిళా సెల్ నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్, అలాగే క్యారమ్ పురుషుల, మహిళల డబుల్స్ విభాగాలలో పోటీలున్నాయి. ఏప్రిల్ 23న ప్రారంభమైన, 25వ తేదీ (శుక్రవారం) వరకు కొనసాగే ఈ పోటీలలో వివిధ విభాగాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటూ, క్రీడాజట్టు స్ఫూర్తిలను ప్రదర్శిస్తున్నారు. విజేతలను వారి ప్రతిభ, అంకితభావాన్ని గుర్తించేలా ముగింపు వేడుకలో ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించనున్నారు. ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బందితో సహా పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు.డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ సహకారం, మద్దతుతో సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ ఈ టోర్నమెంటును సమన్వయం చేస్తున్నారు. ఈ చొరవ, అధ్యాపకులు, సిబ్బంది వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నిరంతరం అభివృద్ధి చెందేలా, సమ్మిళిత, శ్రేయస్సు ఆధారిత ప్రాంగణ సంస్కృతిని పెంపొందించడానికి గీతం హైదరాబాద్ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.



## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- ఆరుట్లలో జీవన్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆరుట్ల గ్రామానికి చెందిన పంబాల జీవన్ జీవన్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను విష్ణు వర్ధన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని సమయాన్ని వృధా చేయకుండా సరైన మార్గాన్ని ఎంచుకొని ఆ రంగంలో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్ వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మార సురేష్, పంబాల బుగ్గరాములు, బుట్టి కృష్ణ ,యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ ,పంబాల శివ, లక్ష్మనాయక్ ,పాండాల శ్రీనివాస్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈసి ఫలితాలలో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్

- 987 మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన కౌశిక్ గౌడ్
- మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు*

కూకట్ పల్లి,విశాలభారతి:



G. KOUSHIK GOUD
HT NO. 2560206484 SR INTER 987

ఇంటర్మీడియట్ ఎం ఇ సి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఈ ఏడాది కూడా సత్తా చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాలలో తమ ఆధిక్యతను ప్రదర్శించారు. కామర్స్ విభాగంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అత్యధిక మార్కులను సాధిస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాలలో 987 మార్కులతో గడ్డమీది కౌశిక్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సర ఫలితాలలో కే గాయత్రి వర్ధిని, గౌరీష్, ఎమ్మెస్ ఎన్ ఎస్ వి సహిష్ణు లు 500 మార్కులకు గాను 495 సాధించారు. రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ జోన్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ ఎం వలి, కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఘనత మాస్టర్ మైండ్స్ కి దక్కుతుందన్నారు. ఎంఎస్సీ గ్రూపులో తమ కళాశాలకు సాటి లేదని మరోమారు నిరూపితమైందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యాబోధన వల్లే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



## సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

- కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

ఎల్బీ నగర్ విశాలభారతి:

సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు.ఎంపీ నిధులు 10 లక్షలతో అగ్రికల్చర్ కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ కాలనీలో మిగిలి ఉన్న పనులను త్వరలో నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ లో సమస్యలు ఎక్కడ ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.సిసి రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. కాలనీలో మంజూరైనటువంటి పనులన్నీ అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దిండి శశిధర్ రెడ్డి,బ్రహ్మారెడ్డి విజయభాస్కర్ రెడ్డి,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాజు నాయక్, సాయిరాం రెడ్డి, శేఖర్ రెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి,బొడ్డు శ్రీనివాస్, కరాటే రాము, మధు అశుతోష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి సహకరించండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీహెచ్ఈఎల్ యాజమాన్యంతో సమావేశం

పటాన్ చెరు,విశాలభారతి

రామచంద్రపురం డివిజన్ పరిధిలో బిహెచ్ఇఎల్ భూములకు సంబంధించి నెలకొన్న వివాదాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిహెచ్ఇఎల్ ఈడి భరణి రాజాకు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం బీహెచ్ఈఎల్ పరిశ్రమలోని అడ్మిన్ కార్యాలయంలో రామచంద్రాపురం డివిజన్ సంబంధించిన ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులతో కలిసి యాజమాన్యంతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ప్రధానంగా.. ఈఎస్ఐ చర్చి సమీపంలో గల బీరప్ప గుడిని బిహెచ్ఇయల్ పరిశ్రమ భూమిలో ఉందంటూ సంబంధిత అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు బాంబే కాలనీ సమీపంలో ప్రహరీకి అనుకొని గత దశాబ్దాల కాలంగా స్థానిక పాడి రైతులు పశువుల కొటాలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీటిని సైతం తొలగించాలని ఇటీవల బెల్ అధికారులు నోటీసులు అందించారని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. రాయసముద్రం చెరువు సమీపంలో గల మసీదు నిర్మాణం సైతం బెల్ పరిధిలో ఉందంటూ అధికారులు ఇటీవల తాకీదులు జారీ చేశారని పేర్కొన్నారు. పై మూడు అంశాల్లో యాజమాన్యం వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా బీరప్ప గుడి అంశంలో కూల్చి వేసిన స్థానంలో తిరిగి దేవాలయం నిర్మించడంతోపాటు విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. పాడి రైతుల అంశంలో మానవీయ కోణంలో స్పందించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి భరణి రాజా.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కురుమ సంఘం అధ్యక్షులు నరసింహ, పుర ప్రముఖులు ఊరెళ్ళ రాజు, ఐలేష్, కరిక సత్యనారాయణ, అంజన్న, యాదగిరి, గోవింద్, మల్లేష్, కుమార్, నరసింహ, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రమూకలపై కఠినంగా వ్యవహరించాలి

- ఉగ్రదాడి క్షమించరాని చర్య
- కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడంపై రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పర్యాటకుల ప్రాణాలు తీయడం హేయమైన చర్య అని ఉగ్రముకలపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఈ పాశవిక దాడిలో మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలన్నారు. ఈ అమానుష దాడిలో ఆప్తులను కోల్పోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలువాలన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాద మూకలకు స్థానం లేదన్న సందేశాన్ని బలంగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.

## చలో వరంగల్ లక్షలాదిగా తరలివెళ్దాం

- రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం
- బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం శ్రీశైలం పిలుపు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



చలో వరంగల్‌కు లక్షలాదిగా తరలివెళ్లి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని నందివనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం శ్రీశైలం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యాచారం మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగా, కేవలం 16 మాసాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు భరించలేక పోతున్నారన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెలకు నల్ల నీరు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కే దక్కిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. సంవత్సరం కాలం గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందని విమర్శించారు.

## చిర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కీసర,విశాలభారతి :

చిర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం అయ్యాయి.నేటి నుండి మూడు రోజుకు ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. బుధవారం సాయంత్రం ఆలయ చైర్మన్ మల్లరపు లక్ష్మీ నారాయణ ఇంట్లో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేస్తారు.అనంతరం స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తూ భక్తులు కోలాటం ఆటలతో భజనలు చేస్తూ ఊరేగింపుగా గ్రామంలోని ప్రధాన విధుల మీదుగా స్వామి వారిని ఊరేగిస్తూ ఆలయానికి తీసుకొని వస్తారు.





vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
24.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి



**నారాయణపేట, విశాలభారతి:**
జమ్మూ కాశ్మీర్ పహల్గావ్ బైసారన్ లోయలో పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన మారణకాండకు నిరసనగా సాయంత్రం 7 గంటలకు స్థానిక చౌక్ బజార్ నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హిందూ ఐక్య వేదిక, విశ్వహిందూ పరిషత్, మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరారు.



## బంగారు మైసమ్మతల్లిని దర్శించుకొన్న తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్

**సికింద్రాబాద్, విశాలభారతి:**
మధురానగర్ బంగారు మైసమ్మతల్లి 9వ వార్షికోత్సవంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ బంగారు మైసమ్మతల్లిని దర్శించుకొని అమ్మవారి ప్రతేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు జి వి క్రిష్ణ, సికింద్రాబాద్ తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయకుమార్, చిరంజీవి రాజు, వెంకటస్వామి, బండి మురళి క్రిష్ణ, చంద్రమోహన్ తెదేపా సీనియర్ నాయకురాలు శేషిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షురాలుగా వేముల పుష్ప లత గౌడ్

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షురాలుగ వేముల పుష్ప లత గౌడ్ ని నియమిస్తూ నియామక పత్రం, గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు నక్కకృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. నన్ను ప్రచార కమిటీ అధ్యక్షురాలుగా నియమించినందుకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అదే విదంగా గౌడ్ జాతి అభివృద్ధికి తనవంతు సమయాన్ని కేటాయిస్తూ గౌడ్ జాతి హక్కుల కొరకు నిరంతరం పాటుపడతానని ఆమె తెలిపారు.



## అగ్నిప్రమాదానికి గురైన లారి

- మంటలను ఆర్పిన ఫైర్ఇంజన్
- డ్రైవర్ కు తప్పిన ప్రాణాపాయం



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**
ఓ లారీలో సాంకేతిక లోపం వల్ల ఇంజన్ లో ఆకస్మాత్తుగా మంటలు వచ్చి తగలబడ్డ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మాటూరు నుండి హైదరాబాద్ వైపు బండల లోడుతో వెలుతున్న ఓ లారీ ఇబ్రహీంపట్నం చెరువు కట్ట పైకి రాగానే లారీ ఇంజన్ లో సాంకేతిక లోపం వల్ల ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ లారీలో నుంచి కిందకు దిగి ప్రాణాపాయం నుంచి తప్పించుకొని పారిపోయాడు. స్థానికులు ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వాళ్ళు ఫైర్ ఇంజన్ తో వెళ్లి తగలబడ్డ లారీ మంటలను ఆర్పారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- హిందు ముస్లింల పై కాల్పులు జరిపిన దుండగులను అత్యంత కఠినంగా శిక్షించాలి
- గ్యార మల్లేష్ నాయకులు



**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**
జమ్మూ కాశ్మీర్లోని పర్యాటక ప్రాంతమైన పహల్గామ్లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో అనేక మంది హిందువులతో పాటు ముస్లింలు కూడా మరణించడం జరిగిందని బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామన్నారు , కాల్పుల్లో మరణించిన, గాయపడిన సంఘటన చాలా బాధాకరమైనది , ఖండించదగినది ఆందోళనకరమైనది అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్గా తీసుకుని కఠిన చర్యలు తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ఉగ్రవాద దాడిని నిరసిస్తూ బిజెపి నిరసన

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
మంగళవారం రోజు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లు తో పాటు రంగా రెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతీపై ప్రజలకు అపోహ వద్దు జిల్లా కలెక్టర్ గౌతం పొట్రో

**మేడ్చల్ కలెక్టరేట్,విశాల భారతి :**
ఎంతోమంది మేధావులు నిపుణులు అనుభవజ్ఞులు లీగల్ ఎక్స్పర్ట్స్ తో కలిసి ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజలకు రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ భూభారతి చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.బుధవారం మేడిపల్లి మండలంలోని పిర్జాదిగూడ గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రో ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి పరుస్తూ ధరణిలో తెలిసి తెలియక జరిగిన తప్పులను సవరించే ఆప్షన్ ఈ భూ భారతిలో ఉందని ఆర్డీవో కు అధికారాలు ఈ చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ఈ భూభారతిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.భూ లిటిగేషన్ సమస్యలను కూడా భూ భారతిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు.భూ సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా భూ ఆధార్ కూడా ఈ భూ భారతిలో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ మొటేషన్ చేసే విధంగా ఆప్షన్ ఉందన్నారు.విరాసత్ మొటేషన్ చేయాలంటే తప్పకుండా సంబంధికులకు నోటీసులు జారీ చేసి పరిశీలించిన అనంతరం చేస్తామన్నారు.ప్రతి సమస్యకు రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఈ భూ భారతి చట్టం లో ఉందని కలెక్టర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు.ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని,ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు.ఇంటి స్థలాలు, ఆబాది,వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి,స్థానిక తహసీల్దార్ సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బారిన పడిన జర్నలిస్ట్ జగన్

- సిపిఎం పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం ప్రజాపక్షం సీనియర్ రిపోర్టర్ గూడెం జగన్ గౌడ్ గత నాలుగు రోజులుగా అనారోగ్య కారణంగా బాధపడుతు.. హయత్ నగర్ లోని నీలాద్రి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు, ఈ విషయం తెలిసిన వెంటనే జగన్ను సిపిఎం పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదవ రెడ్డి మండల కౌన్సిలర్ సభ్యులు ధూవం నిరంజన్ సర్వసేవ సంఘ జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజ్ తదితరులు పరామర్శించారు, ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులను జగన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు సాధ్యమైనంత త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు, అలాగే డాక్టర్లను సైతం వారు వైద్యం మెరుగ అందించాలని కోరడం జరిగిందని తెలిపారు.



## వివాహిత అదృశ్యం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
వివాహిత అదృశ్యం అయినా ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తిరెడ్డి కాలనీ పెద్ద అంబర్ పేటకు చెందిన అంగడి సుకన్య (30) ఓ సీసాల కంపెనీలో పని చేస్తుంది. ఈనెల 18న తన భర్త అంగడి వెంకన్న పని నిమిత్తం తన సొంత గ్రామం ఐన ఇల్లందు వెళ్ళాడు. తిరిగి ఈనెల 20న ఉదయం ఏడు గంటల సమయంలో అంగడి వెంకన్న తన భార్య సుకన్యకు పలుమార్లు ఫోన్ చేయగా స్పందించలేదు. అదే రోజు ఉదయం 10గంటల సమయానికి అంగడి వెంకన్న ఇంటికి తిరిగి వచ్చేసరికి అంగడి సుకన్య తన ఇద్దరు పిల్లలు అంగడి అనుష్క (15) అంగడి సాయి చరణ్ (13) ముగ్గురు కనిపించకపోవడంతో తన భార్యా పిల్లల గురించి చుట్టు పక్కల ప్రాంతాల్లో బంధువుల దగ్గర వెతికి ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ లను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హయత్ నగర్ అడ్మిన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.



## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- ఆరుట్లలో జీవన్ డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాల భారతి**
యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆరుట్ల గ్రామానికి చెందిన పంబాల జీవన్ జీవన్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను విష్ణు వర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని సమయాన్ని వృధా చేయకుండా సరైన మార్గాన్ని ఎంచుకొని ఆ రంగంలో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్ వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మార సురేష్, పంబాల బుగ్గరాములు, బుట్టి కృష్ణ ,యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ ,పంబాల శివ, లక్ష్మ నాయక్ ,పాండాల శ్రీనివాస్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కార్తికేయ కళాశాల విజయకేతనం

- గ్రామీణ ప్రాంతాల్లో తిరుగులేని విజయం
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు

* సంతోషం వ్యక్తం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్




**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**
రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాల విజయకేతనం ఎగురవేసింది. ఇంటర్మీడియాతో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో ఇబ్రహీంపట్నంకు చెందిన ముల్లు రోహిణి కి 1000 మార్కులకు 992 మార్కులు సాధించింది. కప్పాపహాడ్ కు చెందిన ఉప్పుంతల వైష్ణవి కి 1000 లకు 992 మార్కులు , ఆకులమైలారం కు చెందిన కడారి శ్రావణి కి బైపీసీ లో 1000 మార్కులకు 988 ఇబ్రహీంపట్నం కు చెందిన ఇంద్రకంటి ప్రీతిక కి సిఇసిలో 1000 మార్కులకు 974 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో దూది ప్రియమణి ( ఇబ్రహీంపట్నం ) 470 మార్కులకు 466 మార్కులు దొంతరమోని వైష్ణవి ( ఖానాపూర్ ) కి 470 మార్కులకు 465 , సొప్పరి అమూల్య ( ఇబ్రహీంపట్నం ) 465 , బైపీసీ లో ఓరుగంటి మనీష (జాపాల) కి 440 మార్కులకి 436 , సిఇసి లో మేడారం దీప్తి ( ఎలిమినేడు ) 500 మార్కులకు 484 సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి సహకరించిన కళాశాల సిబ్బందికి , వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఉగ్రవాద దాడిని నిరసిస్తూ బిజెపి నిరసన..

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**
మంగళవారం రోజు జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లు తో పాటు రంగా రెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజు ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఓ ఆర్.ఆర్ సర్వీస్ రోడ్డు వెంట గల పెద్ద అంబర్పేట్ చెక్ డ్యాం లో ఒక గుర్తు తెలియని మహిళ మృతుదేహం లభించడం జరిగింది, మృతురాలి వయసు దాదాపు 30 సంవత్సరాలు ఉంటుందని తను బీహార్ వాసిగా గుర్తించారు మహిళా మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ మార్చ్కి కి తరలించడం జరిగింది, ఎవరైనా గుర్తిస్తే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద సంప్రదించగలరని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు .







# త్రవ్వారు... వదిలేశారు

**ఆమనగల్లు, విశాలభారతి:**

ఆమనగల్లు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో సిసి రోడ్డు అభివృద్ధి పనులు మొదలు పెట్టి పూర్తి చేయకపోవడంతో రాకపోకలకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కాలనీలోని నూతన రోడ్లను వేస్తామని చెప్పి ఉన్న రోడ్లను తవ్వి తరువాత పట్టించుకోకపోవడంతో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి.అభివృద్ధి పేరుతో కాలనీలోని రోడ్డును తవ్వి వదిలేశారు. అయితే ప్రస్తుతం ఈ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. జరుగుతున్న పనులు కూడా నత్త నడకన కొనసాగాయి. దీంతో ఆ ప్రాంత వాసులు రాకపోకలకు అనేక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు తవ్వి వదిలిన రోడ్డుపై ప్రయాణిస్తూ అదుపుతప్పి కిందపడి గాయాల పాలవుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ రోడ్డు పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని స్థానికులుమండిపడుతున్నారు. ఇలా ఎన్ని రోజులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# పాతికేళ్ల బిఆర్ఎస్ పండగకు తరలిరండి

- రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**ఆమనగల్లు,విశాలభారతి:**




తెలంగాణ ప్రజా గొంతుకలను ఏకం చేసి తెలంగాణ సాధనలో ముందుండి నడిపించిన బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కోరారు. ఈనెల వరంగల్ జిల్లా, ఎల్కతుర్తిలో జరిగే సభకు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, దండులా కదలిరావాలని గ్రామ గ్రామాన ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా రజత్తోత్సవ సభకు సంబంధించిన గోడరాతలు కల్వకుర్తి ఇన్చార్జి జైపాల్ యాదవ్ గారి నాయకత్వంలో రాస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బహిరంగ సభకు ఈ నెల 27న ప్రణాళిక బద్ధంగా నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ మేరకు నియోజకవర్గంలో అవసరమైన ప్రదేశాలలో గోడరాతలు రాయిస్తున్నట్లు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట నూతన కమిటి ఏకగ్రీవం గా ఎన్నిక

**సూర్యాపేట,విశాలభారతి**

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట 2025 2026 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు మిరియాల సుధాకర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లయన్స్ సర్వీస్ సెంటర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేటకు నన్ను అధ్యక్షునిగా, కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధికారులకు, లయ న్స్ సభ్యులకు, లయన్స్ పెద్దలకు ఎన్నిక కొరకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శి గా గుండా లక్ష్మయ్య, కోశాధికారి గా పాశం అనంత రావు, ఉపాధ్యక్షులుగా ఈగ దయాకర్ గుప్తా, ఎర్రంశెట్టి ఉపేందర్, జాయింట్ సెక్రెటరీగా చీకూరి కృష్ణ గౌడ్, మెంబర్షిప్ చైర్మన్ గా మలీగి రెడ్డి కృష్ణారెడ్డి, సర్వీస్ చైర్మన్ గా కుమ్మరి కుంట్ల లింగయ్య, మార్కెటింగ్ చైర్మన్ గా శివరాత్రి రవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా వాంకుడోత్ వెంకన్న, స్కూల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ గా పుట్టా వెంకన్న, డయాబెటిక్ క్యాంపు చైర్మన్ గా ముద్ద బిక్షపతి యాదవ్, ఫండ్ రైజింగ్ చైర్మన్ గా అందేం వెంకన్న, ఐ డొనేషన్ చైర్మన్ గా వెంపటి శబరి నాథ్, సోషల్ మీడియా చైర్మన్ గా మీలా వంశీలు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కమిటీకి ఎన్నికల అధికారులుగా పటేల్ నరసింహారెడ్డి, పెండెం చంద్రశేఖర్, ఉప్పల రాజేంద్రప్రసాద్ లు వ్యవహరించినట్లు తెలిపారు.



# సోలిపేటలో ఘనంగా మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, విశాలభారతి:**

సూర్యాపేట మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సూర్యాపేట మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో బుధవారం కందుల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికి పంచారు. మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉన్నతమైన పదవులు పొందాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ నాయకులు గోగిరెడ్డి వెంకట రెడ్డి తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి కళ్యాణం

**సికింద్రాబాద్,విశాలభారతి:**

సీతాఫల్మండి డివిజన్లోని మధురానగర్ కాలనీ లోని బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవం, అమ్మవారి కళ్యాణం ఘనంగా జరిగాయి. ఈ పూజల్లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి పాల్గొన్న సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఆదం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

**ఆమనగల్లు,విశాలభారతి:**




జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో యాత్రికులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ బుధవారం ఆమనగల్లులో బీజేపీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మాట్లాడుతూ హిందువులనే లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించి 30 మంది యాత్రికులను పొట్టన పెట్టుకోవడం దిగ్భ్రాంతి కరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, మండల బీజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్,మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు నాగిళ్ల సందీప్,కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్,కౌన్సిలర్స్ మాజీ ఝాన్సీ శేఖర్,కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, శ్రీకాంత్ సింగ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ మీడియా ఇన్చార్జ్ పద్మ ప్రశాంత్, నరేందర్ రాథోడ్, సాయిబాబా, వెంకటేష్, నరసింహ, రాఘవేందర్,టిల్లు యాదవ్,శ్రీశైలం, శ్రీను, బాలు నాయక్,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలి**

జమ్మూకశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు ర్యాలీలో పాల్గొని జాతీయ జెండాను ప్రదర్శించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్,మాజీ ఎంపిటీసీ కుమార్, పంతు,వెంకటయ్య,గుత్తి బాలస్వామి, హేమ్లా నాయక్ , నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేష్ నాయక్, సుభాష్,డేరంగుల వెంకటేష్, రమేష్ నాయక్ లండం యాదయ్య, ఏనుముల రమేష్,వడ్డేమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, సతీష్, మహేష్ ,శ్రీను , మాల్యా ,శ్రీకాంత్ ,మణిపాల్ , పత్య, గణేష్ , రాములు, శివ, ఉష్లా , మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ లక్ష్మీ వెంకట సాయి ఒకేషనల్ కళాశాలకు రాష్ట్రంలోనే టాప్ ర్యాంకులు

- ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్
- కె. బాలాగౌడ్.

**సూర్యాపేట, విశాలభారతి:**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకట సాయి వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్రంలోనే టాప్ ర్యాంకులు పొందినట్లు కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాలగౌడ్ తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించి మాట్లాడారు. ఎంపీహెచ్డబ్ల్యు (ఎఫ్) గ్రూప్ మొదటి సంవత్సరం విద్యార్థిని గుంజ హాసిని 500 మార్కులకు 494 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది అన్నారు. అలాగే కంప్యూటర్ సైన్స్ గ్రూపులో నక్కల కీర్తన 500 కు 482, డైరీ గ్రూపులో ముండ్ల మౌనిక 500లకు 475, ఎస్. గోపి 500 కు 473, ఫిజియోథెరపీలో ఎం. అస్మిత 500 కు 466, బత్తుల శిరీష 465, ఈటి గ్రూపులో ఏ.అభిలాష్ 500 కు 464, శ్రీవల్లి 467, కే కమల్ 460 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీహెచ్ డబ్ల్యూ (ఎఫ్) గ్రూపులో కె. వంశవర్ధిని 1000 మార్కులకు 989, ఎమ్మెల్టి గ్రూపులో కారింగుల సౌజన్య 981, ఫిజియోథెరపీ గ్రూపులో వి.గణేష్ 978, గంపల అక్షిత 978, అనంతుల సింధుజ 977, డి జస్వంత్ 968, డి శ్రీ లక్ష్మీ భవాని 967, జి భార్గవి 957, కే పవిత్ర 946, కే ప్రమోద్ 946, డి హేమంత్ 939 మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు పొందినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర జిల్లా స్థాయి ర్యాంకులు పొందిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు. క్రమశిక్షణ కలిగిన ఉత్తమ విద్యా బోధనతో తమ విద్యార్థులు ఉన్నతమైన మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు పొందడం గర్వకారణమన్నారు. ప్రస్తుతం సమాజంలో ఒకేషనల్ విద్యకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి తమ కళాశాలను విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారింగుల విజయలక్ష్మి, ప్రిన్సిపల్ స్వాతి, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దిగిన బంగారం

**తరువాయి భాగం**

ధర రూ.90,300గా ఉంది. హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, ముంబై, కోల్ కతా, చెన్నై నగరాల్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.98,350గా, 22 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.90,150గా ఉంది. కాగా, మంగళవారం నాడు బంగారం ధరలు తొలిసారిగా లక్ష రూపాయల మైలురాయిని అధిగమించి రికార్డు నెలకొల్పిన విషయం తెలిసిందే. ఢిల్లీ, ముంబై, కోల్ కతా, చెన్నై సహా అన్ని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన ఒక గ్రాము బంగారం ధర రూ.10,000 పైనే పలికింది.



అత్యధికంగా దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం ధర రూ.1,02,160కు చేరింది. ఇవాళ కాస్త దిగొచ్చింది

# చలివేంద్రం ప్రారంభం

**ఆర్మూర్, విశాలభారతి.**




రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆర్మూర్ ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణములోని మామిడిపల్లి చౌరస్తా సమీపములో గల ఖాందేష్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రం కేంద్రాన్నీ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలములో బాటసారుల దాహార్తిని తీర్చడము కోసం తమ వంతు కృషి చేయాలనే ఉద్దేశ్యముతో రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు.అనంతరం వారిని అభినందించారు. రక్ష సభ్యులందరు కలిసి వినయ్ రెడ్డి నిశాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, పీసీసీ మాజీ కార్యదర్శి, రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేష్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, యస్ జీ శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి తులసి పట్వారి, డాక్టర్ బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, మక్కల సాయినాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్ పల్లి నారాయణ, భూపేందర్, ఆవుల అశోక్, రాము, దొండి రమణ, జిమ్మీ రవి, నటరాజ్, గోక శరత్, నరేశ్, మహేష్ కళ్యాణ్, ఖాందేష్ గంగా మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**సూర్యాపేట, విశాలభారతి:**

ఈనెల 24 నుండి మే 4 వరకు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో జరుగు ఉచిత యోగా శిక్షణ తరగతులను విద్యారులు సద్వినియోగం చేసుకోవాలనీ యోగ గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వేసవి సెలవులను పురస్కరించుకొని ఈ నెల 24 నుండి మే 4 వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఈ ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ చేయడం ద్వారా విద్యార్థులకు జ్ఞాపక శక్తిని మెరుగుపరచడంలో ఉపయోగపడుతుందనీ, ప్రత్యక్ష ప్రయోజనం, మెరుగైన విద్యాపని తీరు, శ్రద్ధ పరిధిని దృష్టిని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుందనీ తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోగలుగుతారని తెలిపారు. వేసవి సెలవులల్లో ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవలసినదిగా కోరడం జరిగింది. ఈ కార్య క్రమంలో సాధకులు శ్రీదేవి, సుజాత, ఉమా, దివ్య, ధనలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



cinema updates

# మనోడే టాప్...



ఏ సినిమా రిలీజ్ అవుతున్నా ప్రమోషన్స్ కంపల్సరీ. అందులో హీరోలు కచ్చితంగా సందడి చేయాల్సిందే. అప్పడే మూవీపై హైప్ క్రియేట్ అవుతుంది. అందుకే ఇప్పుడు టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, కోలీవుడ్ ప్రముఖ నటుడు సూర్య తమ అప్ కమింగ్ చిత్రాల ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు. రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో హోప్స్ ఉన్నాయి. నాని హిట్-3 థర్డ్ కేసుతో సందడి చేయనుండగా, రెట్రోతో సూర్య థియేటర్లలోకి రానున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ రెండు సినిమాలు.. మే 1వ తేదీన విడుదల అవ్వనున్నాయి. అయితే ప్రమోషన్స్ విషయంలో చూసుకుంటే సూర్య కన్నా నాని తన డామినేషన్ చూపిస్తున్నారు. ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో వరుస ఇంటర్వ్యూలు ఇచ్చిన నాని.. ఇప్పుడు బీ టౌన్ లో ఉన్నారు. అక్కడ ఇంటర్వ్యూస్ ఇస్తున్న టైమ్ లోనే.. ఇక్కడ కూడా వీడియోస్ బయటకు వస్తున్నాయి. దీంతో ఎక్కడ చూసినా నానినే కనిపిస్తున్నారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు.. నాని ఇంటర్వ్యూల గ్లింప్సే కనిపిస్తున్నాయి. దీంతో ప్రమోషన్స్ విషయంలో నాని ఓ స్ట్రాటజీ ఫాలో అయినట్లు క్లియర్ గా తెలుస్తోంది. అది వర్కౌట్ అయిందని చెప్పాలి. మరికొద్ది రోజుల్లో జరగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్ ను స్పెషల్ అండ్ గ్రాండ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మొత్తానికి ట్రైలర్ తో పాజిటివ్ బజ్ క్రియేట్ అవ్వగా.. ఇప్పుడు ప్రమోషన్స్ తో మంచి హైప్ నెలకొంది. అయితే తెలుగులో రెట్రో కన్నా హిట్-3పైనే ఎక్కువ బజ్ ఉంది. ఎందుకంటే సూర్య గత మూవీ కంగువా డిజాస్టర్ గా మారింది. ఆ తర్వాత మేకర్స్ రిలీజ్ ట్రైలర్.. అనుకున్నంతలా తెలుగు ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. కథలో కొత్తదనం లేదని అనేక మంది కామెంట్స్ పెట్టారు. అలా అని సినిమాపై ఇప్పుడు మనం జడ్జిమెంట్ ఇవ్వలేం. కోలీవుడ్ లో ఓకే కానీ.. టాలీవుడ్ లో మాత్రం హైప్ అంతగా లేదని తెలుస్తోంది. అయితే కార్తీక్ సుబ్బరాజ్ మ్యాజిక్ క్రియేట్ చేస్తే సినిమా హిట్ అయ్యే అవకాశం ఉంది. కానీ ప్రమోషన్స్ విషయంలో నాని.. హైప్ విషయంలో హిట్-3 చిత్రాలు ముందున్నాయి. మరి రిలీజ్ అయ్యాక రెండు సినిమాలు ఎలాంటి హిట్ అవుతాయో అంతే వేచి చూడాలి.

# మృణాల్ అనుకోని అతిథికి హాయ్..!



'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం అడవి శేష్‌తో కలిసి 'డెకాయిట్' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అయితే హిందీలో మాత్రం ఈమె దాదాపు అర డజను సినిమాలు చేస్తుంది. అందులో కొన్ని షూటింగ్ దశలో ఉంటే కొన్ని చర్చల దశలో ఉన్నాయి. రాబోయే ఏడాది కాలంలో నాలుగు అయిదు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చేంత బిజీగా ఉంది. వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

మరోసారి తన ఫోటోను షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు వార్తల్లో నిలిచింది. ఈసారి తన క్లోజప్ ఫోటోను షేర్ చేసి ఫేస్ పై ఉన్న మొటిమను చూపించింది. సాధారణంగా హీరోయిన్స్, సెలబ్రిటీలు మొటిమలను దాచేందుకు శథవిధాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అలాంటిది మృణాల్ ఠాకూర్ తన మొటిమను చూపించడంతో పాటు, ఆ మొటిమకు హాయ్ అంటూ ఫన్నీ పోస్ట్‌ను షేర్ చేసింది. హాయ్ పింపుల్, నువ్వు వెళ్లేది ఎప్పుడు..? నాకు త్వరలోనే షూట్ ఉంది అంటూ స్మైల్ ఈమోజీలను షేర్ చేసింది. కనిపించి కనిపించకుండా ఉన్న ఆ మొటిమను గురించి ఆందోళన చెందకుండా చాలా సింపుల్‌గా ఆ మొటిమకు సంబంధించిన విషయాన్ని తీసుకున్న మృణాల్ ఠాకూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. చాలా మంది అమ్మాయిలు ఒక్క మొటిమ రాగానే బాబోయ్ నా ఫేస్ అంతా పాడై పోతుందేమో, నా అందం తగ్గుతుందేమో అని భయపడుతారు. ఇక హీరోయిన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మొటిమలు రాకుండా ముందస్తుగానే చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. మృణాల్ ఠాకూర్ మాత్రం తనకు వచ్చిన అనుకోని అతిథికి స్వాగతం చెప్పడంతో పాటు, ఎప్పుడు వెళ్తావు, వెళ్లిన తర్వాత షూటింగ్‌కి వెళ్లాలి అంటూ ఫన్నీగా స్పందించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మామూలుగానే హీరోయిన్స్ అందంకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. అయితే కొందరు మొటిమలతోనూ చాలా అందంగా కనిపిస్తారు. మృణాల్ కూడా ఆ మొటిమ ఉన్నా చాలా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. తెలుగులో సీతారామం సినిమాతో ఎంట్రీ ఇచ్చి సూపర్ హిట్ దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. హాయ్ నాన్న సినిమాలో నానికి జోడీగా నటించి మెప్పించింది. ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో మృణాల్ నటనతో మెప్పించింది. మృణాల్ అందమైన రూపంతో పాటు, నటన ప్రతిభ ఉన్న నటి కావడంతో అన్ని భాషల్లోనూ ఆఫర్లు వస్తున్నాయి. త్వరలోనే ఈమె తమిళ్ మూవీతోనూ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. హిందీలో దశాబ్ద కాలంగా సినిమాలు చేస్తోంది. ఈమధ్య కాలంలో అక్కడ పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈమె బుల్లి తెరపై కూడా కెరీర్ ఆరంభంలో కనిపించి సందడి చేసింది.

# సందీప్ షాక్ ఛేంజ్..?



యానిమల్ సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకున్న డైరెక్టర్ సందీప్ వంగా తన నెక్స్ట్ సినిమా రెబల్ స్టార్ ప్రభాస్ తో స్పిరిట్ సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. తన మార్క్ ఒక పోలీస్ స్టోరీతో రాబోతున్నాడు. ఈ సినిమాను ప్రత్యేకంగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు. ప్రభాస్ ఎప్పుడు టైం ఇస్తే అప్పుడు సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు. ఐతే స్పిరిట్ సినిమా కు ప్రభాస్ డేట్స్ ఇవ్వాలంటే కమిట్ అయిన సినిమాలు పూర్తి చేయాలి.సందీప్ వంగ తన సినిమా మొదలైతే పరుగులు పెట్టిస్తాడు. అంతేకాదు రిలీజ్ వరకు పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వెళ్తాడు. ప్రభాస్ ఈమధ్య సినిమాలైతే లైన్ లో పెడుతున్నాడు కానీ పూర్తి చేయడం మాత్రం లేట్ అవుతుంది. అందుకే ప్రభాస్ స్పిరిట్ తో పాటు సందీప్ మరో ప్లాన్ కూడా చేసినట్టు తెలుస్తుంది. సందీప్ తో సినిమా చేసేందుకు చాలామంది స్టార్స్ రెడీగా ఉన్నారు. వారిలో అల్లు అర్జున్, రామ్ చరణ్, విజయ్ దేవరకొండ ఉన్నారు. స్పిరిట్ సెట్స్ మీదకు తీసుకెళ్లి అది చేస్తూనే చరణ్ సినిమా లేదా విజయ్ తో సినిమా పనులు మొదలు పెట్టాలని ఫిక్స్ అయ్యాడట సందీప్ వంగ. ఎందుకంటే ప్రభాస్ సినిమా కోసమే మరో 3 ఏళ్లు టైం పెడితే నెక్స్ట్ సినిమాకు మరో ఏడాది దాకా పడుతుందని అనుకుంటున్నాడు. అందుకే ప్రభాస్ సినిమాతో మొదలు పెట్టి అది చేస్తూనే మరో సినిమాను కూడా స్టార్ట్ చేయాలని చూస్తున్నాడు. అలా కాకుండా ప్రభాస్ స్పిరిట్ పూర్తిగా ఏడాదిలో పూర్తి చేసేలా ఉంటే అలా సినిమాను చకచకా చేసి నెక్స్ట్ సినిమాకు వెళ్లే ఛాన్స్ ఉంటుంది. మరి ప్రభాస్ సందీప్ కి అతను కోరిన టైం ఇస్తాడా లేదా అన్నది చూడాలి. వీటితో పాటు సందీప్ వంగాకి యానిమల్ పార్క్ కూడా ఉంది కాబట్టి అది కూడా చేయాలనే ప్లానింగ్ లో ఉన్నాడు. పాన్ ఇండియా లెవెల్ లో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ గా ఉన్న సందీప్ వంగా సినిమాలతో ఫ్యాన్స్ కి అదిరిపోయే ట్రీట్ ఇవ్వాలని చూస్తున్నాడు. ప్రభాస్ స్పిరిట్ కోసం మాత్రమే పనిచేసే ఛాన్స్ ఉందా లేదా అన్నది చూడాలి. ప్రస్తుతం ప్రభాస్ రాజా సాబ్, ఫౌజీ సినిమాలు చేస్తున్నాడు. స్పిరిట్ ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ కూడా ఆసక్తిగా ఉన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.